# దారి మరచిన కథ

— సీయస్సీ మురళి

"మన అంధదేశపు నాయకుల వారికి మనసు బాగోలేదట"

"ఏమైంది?"

"మనసు బాగోలేదంటున్నారు. ఒంట్లో కూడా నలతగా వుందంట"

"ఎందుకు?"

"ఒళ్లూ, మనసూ రెండూ బాగో లేవు."

"బాగోలేవు సరే! ఏం చెయ్యబోతున్నారంట?"

"అభోజనం పడుక్కుంటారంట"

"పూర్తిగా అభోజనమే! అన్నం, కూరా, పప్పూ, దప్పళం, పులిహోరా, పాయసం, జీడిపప్పు ఉప్మా, కారబ్బూందీ, మైసూర్‌పాకు — ఏదన్నా నాలిక్కోమకుంటారంటారు ... అలాంటిది ఏదీ తినకుండా, కాఫీ కూడా సేవించకుండా, పచ్చి గంగన్నా పుచ్చుకోకుండా అన్న సన్యాసం కానిస్తున్నారంటావా?"

"వివరాలు తెలీవు. అభోజనం పడుక్కుంటున్నారని మాత్రం తెల్సింది."

"కొంత వయసు రాటాక పులిహోరా, పాయసం, నేతులూ, జీడిపప్పులూ అవి ఒంటికి మంచిది కాదటకో! మానే, కొవ్వూ ఎక్కువైతే కొలెస్టరాలు అనే రాక్షసి రక్తనాళాల్లో పేరుకుపోయి గుండె జబ్బులూ అవీ వస్తాయని డాక్టర్లు అంటున్నారు. పల్చటి మజ్జిగలో ఓ దబ్బాకు పడేసి, ఉప్పురాయొకటి నానేసి, నిమ్మకాయ పచ్చడి నంచుకుని, నాలుగు మెతుకులు తిని కానిస్తే మంచిదే! కాని పాపం పూర్తిగా మరీ అభోజనం ఏమిటట?"

"నాయకులవారు బెంగ పెట్టుకున్నారంట"

"ఎందుకని?"

"సెంటర్ వోళ్ల గులాముల్లా వస్తేనే ఇన్కంటాక్సు వోళ్ల కాణ్ణించి నది ఇట్లాగా టాక్సు బాకీ పడ్డావు. కట్టెయ్, లేకపోతే కేసు పెడ్తాం అని తాకీదొచ్చిందంట."

"ఓర్ని అంతేనా? కేసు పెడ్తే ఏమైందేంటి? అంధదేశ పౌరుషాన్ని నిర్లక్ష్యపెట్టి జనాలు కొట్టేస్తే అళ్ళే నోరు మూసుకుంటారు. పార్టీ వోళ్ళని పిలిచి హైదరాబాదులోనూ, తిరుపతిలోనూ, గుంటూర్లోనూ, బెజవాడలోనూ జనాల చేత ప్రసెమ్మలు, స్లోగన్లు, అర్తాక్కు పేల్పించేస్తే సెంటరు వోళ్ళకి గుర్తొచ్చేస్తుంది మన రాజేంద్రుల వోరి ప్రతాపం. కందిరీగల తుట్టని కదిపాంరా బాబో అని తోక ముడిచేస్తారు."

"ఈపారనేం పంజెయ్య నంటున్నారట. బాగా అల్లర్లు జరిగితే లా అండార్డరు బ్రేక్ డౌన్ అని ప్రెసిడెంటు రూలు పెడ్తారని భయపడ్తున్నారు."

"వాళ్ళ బొంద. అలాంటి పని చెయ్యనని సెంటరోడు వాగ్దానాలు చేసేరుగా. అయినా ఇది మన అంధదేశం. ఇక్కడ మన రాజాధి రాజుగారి యిష్టమేలా. ఆరి మదుములు చెప్పిందే ఆర్డరు. ఇదేమన్నా వాళ్ళ తాతగారి దేశం అనుకుంటున్నాడేటి ఆయన గారు!"

"అయ్యన్నీ నిజమే కావొచ్చునుకో. కాని సెంటరోడు చెయ్యడని నమ్మకమేంటి గనక? అయినా యిది తన సొంత యిషయం. దీని కోసం ప్రజా జీవితం స్తంభింపడం తన కిష్టం లేదన్నారట నాయకుల వారు."

"రాజకీయాల్లో సొంత యిషయాలంటూ వుండవ్. అన్నీ పబ్లికు మాటర్సే. ఆయన గార్ని బాకీ పడ్డ టాక్సు కట్టమంటూ బెదిరింపు నోస్తే ప్రజల ముఖం మీద ఉమిసినట్లు కాదేం?"


"నిజమే! ఆయన అంధదేశానికి నాయకుడని, ఆ దేశం వోళ్ళ పౌరుషానికి, పుంసత్వానికి ఆయనే గుర్తు అని కాపోతే అన్నా తాకీదు పంపేవోళ్ళు కాదనలు"

"అదే గద! అయినా ఆయనంతటి నాయకుడు గారు, పేద ప్రజలనంత దారుణంగా ప్రేమించే మనిషి, వోళ్ళ కోసమే జీవితాన్ని త్యాగం చేయాలని రాజకీయాల్లో అడుగెట్టిన వోడు - అలాంటోడు టాక్సు కట్టకపోతేనేం? పేదోళ్ళని ప్రేమించే డబ్బున్నోళ్ళెవ్వరూ టాక్సులు కట్టకూడదని అళ్ళల్లో అళ్ళకి ఓ అంగీకారమైన ఒప్పందం వుండాదనలు. అల్లాంటి దేవుడిలాంటి మనిషి పుట్టడమే యీదేశం అదృష్టం అని ఓ ప్రేమకొని, ఆయన పార్టీని కూడా సెంటరోళ్ళు. అళ్ళ పార్టీలో కల్సేమని, సెంటరోడు కూడా అంధదేశం స్టైల్లో రోపతి వాక్యాయి నిమని అంధదేశం ఆనరరీ సిటిజనుగా డిక్లేరు చేస్కుంటే సరిపోదేంటి?"

"టాక్సు పర్మిగ్గా రద్దు చెయ్యడానికి నాయకులవారు కూడా ఒప్పుకోలేదంట. నిద్రాహారాలు మానేసినా సరే, కాలూ చెయ్యి విరిగేలా కష్టపడి పంజేసినా సరే కట్టేస్తా నంటున్నారంట."

"అయితే మధ్యలో యీ అభోజనాలెందుకంట? అయినా ఆయనగారి కదేం కర్మనయ్యా, ఆయని ప్రేమించే పేదోళ్ళు ఇంతమంది వుండగానూ. అళ్ళందరూ ఓ పూట భోజనం మానేసి ఒకో రూపాయి అయ్యగారి పేర ఓ నిధిలో పడేస్తే అప్పుడే తీరిపోదూ! వెనకటికోసారి పొరదేశం మంత్రిగారి కోసం వాళ్ళ ప్రజలలా చెయ్యలేదేంటి?

"పేదోళ్ళు ఓ పూట భోజనం మానేసినా రూపాయి మిగల్దట. ఖర్చై, పాతిక



పైసం కంటే రావంటున్నారు."

"మరీ అంత దురన్యాయంగా మాట్లాడకూడదయ్యా! అధమ పక్షం నలభై పైసలన్నా మిగుల్తాయి."

"ఆ కాడికి రెండున్నర పూళ్ళు వాళ్ళచేత భోజనం మానిపించేస్తే సరిపోలే! అయినా మన ఆంధ్రదేశంలో పేదోళ్ళు పది లక్షలు మాత్రమేనంటే వున్నది. అంత దరిద్రం వచ్చిందా మనకి?"

"వాళ్ళిప్పటికే రోజూ భోజనం చెయ్యడం లేదంట. ఇంకా ఎక్కడ మాన మంటారు అనడిగేస్తారేమోనని పార్టీ వాళ్ళు భయపడ్తున్నారట."

"అంత వెన్నెముక లేపోళ్ళని పార్టీలో వేసుకుంటే అలాగే నీరికి మందు పోస్తారు. ప్రజలలా అంటార్టయ్యా ఎప్పుడన్నా. నాయకుల వారు వాళ్ళకోసం ఏనేం ఘోరమైన త్యాగాలు ఎప్పుడెప్పుడు చెయ్యడానికి సిద్ధంగా వున్నారో వాళ్ళు మర్చిపోయేరంటావా?"

"పోనీ ఓ పని చెయ్యొచ్చు కద. ఆరి ఎస్టేటు ఒకటమ్మి కట్టి పారెయ్యొచ్చు కద"

"అలాంటి వి.వి. సంపో లిచ్చే వాళ్ళు లేకనే నంటావా?"

"అబ్బే! మీ కులు కలిగోళ్ళ ఎవ్వారాలిలా వుంటాయో తెలిసేడిస్తే కద. హైదరాబాదులో వున్న ఎస్టేటు తాకట్టు పెట్టి సికింద్రాబాదులో స్టూడియో కట్టార్ట. ఆ స్టూడియో మీద అప్పుచేసి నెల్లూర్లో ప్లాస్టిక్ ఫ్యాక్టరీ కట్టించారు. అది మాపించి పాలకొల్లులో షుగరు మిల్లు పెట్టించారు. చిత్తూర్లో కోళ్ళఫారం కోసమని నెల్లూర్లో సినిమా థియేటరు జామీను యిచ్చారంట. కడపలో హోటలు కోసం సొంత ఊళ్ళో పొలాలు అద్దం పెట్టారంట. ఇలా అన్నీ దారం చిక్కులా ఒకదాని కొకటి ముడిపడిపోయి వున్నాయంటున్నారు."

"అదేంటయ్యా - ఇంతకాలం వారు కష్టపడి పస్తేసి ముప్పై నలభై కోట్ల ఆస్తి దాకా సంపాదించారట కదా?"

"ఉండడానికైతే అంతకన్నా ఎక్కువే వుంది. అయితే రాజకీయంలో కొచ్చేముందు వారన్నీ త్యాగం చేసేశారు."

"త్యాగం చేశారా? అంతాస్తీ వదులుకుంటార్టయ్యా ... అదేం త్యాగం?"

"ప్రజలకు సేవ చెయ్యాలని అనుకున్న తక్షణమే ఆయనగారు అన్నీ దేముడి పేరన రాసేశార్ట. అవన్నీ ఓ ట్రస్టులో పెట్టేసి దేముడి ప్రతినిధులుగా పిల్లల్ని చేసి వాళ్ళచేత నడిపించుతున్నార్ట. దేముడి సొమ్ము ముట్టుకునే మనిషి కాదు కద నాయకుడు గారు."

"ఏడ్చినట్టే వుంది. దేముడికో మాలుపోగు యిస్తారు. కాసింత తీర్థం నెత్తికి చెంపలు వేస్కుని, ఓ నమస్కారం పడేస్తారు. కాదంటే ఓ వ్రతమో, పూజో యిచ్చి ఓ వెయ్యో రెండు వేలో పేర్లతో ఆ దేముణ్ని సిగ్గు ప్రసన్నుణ్ని చేస్కుని ఆయనగారి ఆశీర్వాదం తోటి, పోలీసు వాళ్ళ అండదండల తోటి ప్రజాసేవ చెయ్యాలి గాని, ఉన్న ఆస్తంతా ఆయనగారి పేర్న రాసేసి శంకరగిరి మాన్యాలు పట్టేస్తార్టయ్యా మన నాయకుడు గారు? నాన్నగారు దేవుడి పేర్న ఆస్తంతా రాసేసి తమల్నందర్నీ అనాధల్ని చేశారని పిల్లలచేత కోర్టులో కేసు పెట్టించేస్తే సరి!"

"నాయకుడు గారు అందుకు ఒప్పుకోలేదట. తనలో రాజకీయ ప్రాణాలు కొట్టుకుంటున్నన్నాళ్ళు అలా జరిగితే సన్యాసం పుచ్చుకుని వెళ్ళిపోతానంటున్నార్ట."

"సన్యాసమా? బ్లాకులో పుచ్చుకుని, వైటులోనో గ్రేలోనో పుచ్చుకుని, టాక్సు వాడికి లంచం యిచ్చి, మధ్యవర్తుల దగ్గర నానా అగచాట్లూ పడి, కంట్లో వత్తి వేసుకుని మామకుంటూ, కాపాడుకుంటూ వచ్చిన ఆస్తి దేముడికి రాసిపారేసేడం కన్నసన్యాసం మరింకేం వుంటుందేంటి?"

"ఏమో మరి? ఈసారి నిజమైన సన్యాసం పుచ్చుకు వెళ్ళిపోతారేమో?"

"అలా మాత్రం చెయ్యనియ్యరేనయ్యా పార్టీ వాళ్ళు. ప్రజలు మాత్రం ఊరుకుంటారేమిటి? ఇదేమన్నా బుద్ధుడి కాలం కనుకనా, అర్ధరాత్రి పెళ్ళాం పక్కలోంచి లేచి వెళ్ళిపోయేందుకు? మన పత్రికల వాళ్ళు, సిఐడి వాళ్ళు వెయ్యి కళ్ళతో కాస్తూండగా ఆయనగారు సన్యాసం పుచ్చుకుని ఎక్కడికీ పోరు. దేశానికి వారు చెయ్యాల్సిన సేవ యింకా చాలా వుంది."

"పోనీ ఒక పనిచేస్తే సరి. అమెరికాలోనో, ఇంగ్లాండులోనో, ఇంకా ఫ్రాన్సులోనో చంద్రమండలంలోనో మన ఆంధ్రదేశం వాళ్ళున్నారు కదా! వాళ్ళల్లో కొందరు బాగా



డబ్బున్న వాళ్ళనే ఎన్నుకుంటుంటారుగా. ఈ పది లక్షలు వాళ్ళకో లెక్కా? వాళ్ళని కట్టే పడేయమంటే సరి!"

"కట్టెయ్యడానికి వాళ్ళు తయారుగానే వున్నారు. అంతెందుకు - వాళ్ళల్లో ఏ ఒక్క భక్తుడన్నా కట్టెయ్యవచ్చు?

"మరింకేం. కట్టిపారెయ్య మనండి. కథ క్లోజైపోతుంది"

"కట్టేస్తార్ల. కానీ ఒక పేచీ వుంది. వాళ్ళల్లో ఏ ఒక్కడ్నో మంత్రిగా వెయ్యమంటే -?"

"వేస్తే సరి. ఎక్కడ వెయ్యాలి? అమెరికాలో రేగన్ గారి కాబినెట్లోనా - స్వదేశంలో ప్రభువుల సముఖాన వెయ్యాలా?"

"అమెరికాలో ఎందుకు వెయ్యాలి? స్వదేశంలోనే సేవ చెయ్యాలని కదా వుంటుంది."

"మరి చేయించేస్తే సరి. వాళ్ళూ మన వాళ్ళే కదా! వాళ్ళకీ మన స్వభాష మీద ప్రేమ వుంటుంది కదా?"

"ఉండకేం - రాయడం, మాట్లాడం కూడా ఒచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు."

"రాయడం, మాట్లాడ్డం, చదవడం సరిలెయ్. ప్రేమిస్తుంటే చాలు."

"స్వ సంస్కృతి బాగా తెల్సుండే వుంటుంది కదా!"

"తెలుసనే అనుకోవాలి."

"స్వ సినిమాలు చూస్తారా, చూడరా?"

"చూడక చస్తారేంటి. ఎంత కంపుగా టీవీ వీడియోల్లో మేముకు చూసుకు చస్తారు"

"స్వ సంగీతం వింటారా?"

"వినక తప్పుతుందేంటి?"

"డబ్బున్న వాళ్ళే కదా, అది ముఖ్యం మరి!"

"డబ్బుల్లేక పోతే నాయకుల వారి టాక్సు బాకీ వాళ్ళెందుకు చెల్లు చేస్తారయ్యా. వున్నోళ్ళే అయ్యుండాలి."

"మరింక కావాల్సిందేముంటి?? అందులో ఒకడ్ని మంత్రిగా వేసి ఈయన గారి బాకీ కట్టించెయ్య మనండి."

"కానీ ఆ మంత్రి కావాలనుకునే వాడు మన భారతదేశం పౌరసత్వం వదులుకుని అక్కడ సిటిజన్షిప్ పుచ్చుకున్నాడనుకో! అప్పుడు -?"

"సిటిజనేంటి గాడిద గుడ్డు. మనకేమన్నా రికార్డా, దిబ్బా? ఇక్కడ పుట్టే అక్కడ కెళ్ళుంటాడు కదా! ఇక్కడ రక్తమే కదా వాళ్ళలో వుండేది"

"ఏడాదికో, అర్నెల్లకో రక్తం అంతా మారిపోయి పాతదాని బదులు కొత్త దొస్తుందంటారు కద మరి! ఇంకా ఇక్కడి రక్తమే వుందని ఏమిటి నమ్మకం?"

"రక్తం మాటొదిలెయ్. ఇక్కడ పుట్టినోళ్ళందరూ యీ గడ్డ వాళ్ళే. ఓసారి స్వదేశం వాడయితే ఎప్పటికీ స్వదేశం వాడే!"

"పోనీ అయినక్కడ్నే మన స్వదేశపు సంస్కృతికి రాయబారిగా వుండమని కాబినెట్ హోదా యిచ్చి గెజిట్ చేయించేస్తే సరి. అసలు ఒక్కడనేంటి. అక్కడున్న మనోళ్ళందర్నీ అలా కాబినెట్ హోదా రాయబార్లుగా గెజిట్ వెయ్యించినా తప్పులేదంటాను. ఒక్కొక్కళ్ళ దగ్గరా డబ్బులు పుచ్చుకుని యిక్కడ మన దేశ సేవకు ఎందరి పన్ను బాకీలు రద్దు చెయ్యించెయ్యొచ్చు? అక్కడికి మన నాయకుల వారూ, వాళ్ళు వెళ్ళినప్పుడు సంస్కృతికి సంబంధించిన సలహాలూ, సంప్రదింపులు అలాంటోళ్ళతో చేసెయ్యొచ్చు. అక్కడున్నారూ అంటే అలాంటి విషయాలు బాగా తెల్సున్న వాళ్ళే అయ్యుండాలి. ఆయన సలహాలూ, సహకారం తీస్కుని మన స్వదేశాన్ని బాగా అభివృద్ధి చేయించచ్చు కదా!"

"అభివృద్ధి అనే మాట మీరు తీస్కొచ్చారు కనక ఇంటొర్యు పోర్యామ్యుక్కొన్నా, నే మాట్లాడక తప్పదు మరి. ఈ విషయం మరి నే కొంచెం స్టడీ చేశాను కద."

"కానీండి-"


"అభివృద్ధి అంటే అక్కడున్నట్టుగా పెద్ద పెద్ద అపార్టుర్లు కట్టించెయ్యొచ్చు. మన పిల్లల మనసులూ అయినా వికసించాలంటే మరి డిస్కో లాండ్లూ, వీడియో పార్లర్లూ


• SINTEX • SINTEX • SINTEX • SINTEX • SINTEX • SINTEX •

SINTEX • SINTEX • SINTEX •

For every water storage application...

Sintex



AVAIL FROM
200 Lt. To 20,000 Lt.

UNIQUE PROPERTIES

* 100% CEMENT & STEEL SAVING
* 100% LEAKPROOF
* 100% RUSTPROOF
* 100% MAINTENANCE FREE
* LIGHT WEIGHT
* MOBILE
* STRONG & DURABLE
* ECONOMICAL


SINTEX • SINTEX • SINTEX •

EXPRESS

Sintex
THE READYMADE WATER TANKS

Authorised Dealer:
M/s PREMIER MARKETING AGENCIES
Opp. Water Tanks Koritapadu Road
GUNTUR - 7. Ph: 34685

# ఇటుకపూల చెట్టు



పొద్దున్నే
కాంతి కిరీటం ధరించిన
వెండి అంచు తెల్లని మబ్బు
మా పెరట్లో వాలినట్టుంది

పొగలు పొగలుగా రెక్కల వింజామరల్ని వీస్తోంది
హొయలు హొయలుగా
వంటి నిండా నవ్వులు వికసించిన
ఇటుక పూల చెట్టు
వెన్నెల పూలు పూసిన అడవిలోని రాత్రిలా
ఆప్యాయంగా పలకరిస్తుంది

ఆకుల పచ్చదనాన్ని కప్పేసిన పూవుల లాలిత్యంతో
మంచు చీర కట్టుకుని తెగ సిగ్గు పడిపోతోంది
ఎండలో తళుక్కుమనే
లంబాడీ నక్షత్రపుటద్దాల్లా
ముగ్ధ మనోహరత్వపు ధవళకాంతుల్తో
గుబాళిస్తాయా
వాసనలేని ఇటుక పూలు -
మెత్తగా పట్టుకుచ్చుల్లా చెంపల్ని నిమురుతాయి
సుకుమారంగా పక్షి యీకల్లా
కలలై ఆలోచనలని స్పృశిస్తాయి-
పసిపాపల కంటి పాపల స్వచ్ఛతని పొదిగిన
దూర దూర తీరాల నుండి
అనంతమైన ప్రశాంతతను మోసుకొచ్చిన
తెల్లని పావురంలా సాక్షాత్కరిస్తుంది
రేపటిపై నా ప్రగాఢ విశ్వాసంలా
ఎరుపెక్కుతున్న వర్తమానంలో
ఎదురు చూస్తోన్న
అందమైన భవిష్యత్తు స్వప్నంలా
విరాజిల్లుతుంది

— నారాయణ స్వామి

పెట్టేంత మ్యా. లేటెస్టు టెక్నాలజీ మనకి కావాలా వద్దా?"

"కావద్దు మరి. లేపోతే వెనకుండి పోతాం కద"

"అక్కడ అమెరికాలో పదివేల మంది స్మారకం లేకుండా రబ్బరు బొమ్మల్లా పడున్న రోగిష్టి వాళ్ళని ముక్కుల్లో గొట్టాలూ, నోళ్ళల్లో గొట్టాలూ అవీ పెట్టి వాళ్ళు పీల్చలేని గాలి తాము పీల్చి పెట్టే లంగు మెషీన్లూ, గుండె సొంతంగా కొట్టుకోలేక పోతుంటే తమ దగ్గరుండి సాయంగా కొట్టుకుంటుండే గుండె మెషీన్లూ అవీ పెట్టి స్వర్గద్వారాలు దాటిపోకుండా బతికించేస్తున్నారుట. అది పెద్ద ఎచీవ్‌మెంటువూ కదా? అలాంటి సిస్టమ్స్ అవీ మనక్కూడా వుండాలంటారా లేదా?"

"ఉండద్దూ మరి! లేకపోతే వెనక్కుండి పోమూ?"

"ఇక గుండె జబ్బులూ అవీ వచ్చినోళ్ళుంటారనుకో. మాటొస్తే మా ఊళ్ళో ఫిష్ మీల్ ఫ్యాక్టరీ యజమాని కోటేసురుడు. వారబ్బాయికి గుండె చెడిపోయిందీ, వేరే గుండెకాయ పెట్టకపోతే చచ్చిపోతాడూ అంటే, స్పెషల్‌గా ప్లేను వేయించుకుని ఫ్రాన్సు తీసుకుపోయి అక్కడ ఓ యాక్సిడెంటులో చచ్చిపోయిన దరిద్రుడి గుండెకాయ పెట్టి బతికించారు. అప్పుడు అమెరికాలో మన వాళ్ళందరూ అనుకున్నార్ట, అదే కనక మన దేశంలో కూడా యీ వసతులూ అవీ వుంటే ప్లేను ఖర్చులు తగ్గేవి కదా అని. ఇంకా మరి ఏ దేశం నాయకుడు గారికి మూత్రపిండాలు పెట్టాలి అంటే అమెరికా తీస్కెళ్ళారా? ఆ మధ్య మలయాళ దేశంలో గల్ఫ్ నుండి బొంబాయికీ, బొంబాయి నుండి గల్ఫ్‌కి దొంగ సరుకు చేరేసే మెగా మిలియనీరు అయిన ఓ గొప్పాయనకి అదాయన జబ్బు చేస్తే ఆయన్ని టెక్సాసు తీసుకుపోవల్సొచ్చిందట. మళ్ళీ ప్లేను ఖర్చులూ అవీ. అందుకని మన అంతదేశంలో ఎంత ఖర్చయినా సరే అన్ని మ్యాడ్రన్ ఫెసిలిటీను దిగించి ఆసుపత్రులు కట్టించాలి. కాదంటారా?"

"దానికి చాలా డబ్బవదూ?"

"అయితే —?"

"గుండె జబ్బులూ, క్యాన్సర్లూ వొచ్చేవరకూ నిలబడకుండా చాలామంది పేదోళ్ళు ముందే చస్తున్నారుగా?"

"చస్తేనేం? ఒకడు చస్తే ఒకటి పాయింటు తొమ్మిది మంది పుడుతున్నారుగా. అంటే ఒక దరిద్రుడు చస్తే ఇంచుమించు యిద్దరు దరిద్రులు పుడుతున్నారు. వాళ్ళకేం కరువు లేదు. ఉన్నోళ్ళు మాదు — మన్నా రేటులో పెరుగుతున్నారుట. యిదేశాల్లో వున్నోళ్ళని దిగుమతి చేస్కోవాల్సిన పరిస్థితి. అయినా లేనోళ్ళు చస్తున్నారంటే తాగేందుకు మంచినీళ్ళు లేక చస్తున్నారు. మంచినీళ్ళు దిగుమతి చేస్కోలేం కదా?"

"అయితే అది ట్రాజెడీ కాదంటారా?"

"లేనోళ్ళు చస్తున్నారంటే పోషణ సరిగ్గా లేక చస్తున్నారు."

"అయితే అది ట్రాజెడీ కాదంటారా?"

"వాళ్ళు చస్తున్నారూ అంటే మరి వాళ్ళకి ఎవసాయాలూ అవీ చేస్కునేందుకు పొలాలు కావాలి. పొలాలు కావాలీ అంటే పొలాలు బలిసినోళ్ళ దగ్గర్నుంచి తీస్కోవాలి. మా దగ్గరేం అంత పొలాల్లేవు. అమెరికా వోడి దగ్గర్నాడు ఎంతెంతున్నాయో అంటారు వాళ్ళు. అమెరికా వాడ్నొదిలెయ్యండయ్యా ... చైనావాడికీ, జపాను వాడికీ, కొరియా వాడికీ - వాళ్ళతో కదా మనం పోల్చుకోవాల్సింది - వాళ్ళ దగ్గర ఒక్కో తలకాయకి వున్న పొలం కంటే మందగ్గర ఎక్కువే వుంది అన్నాననుకో మరి మాకు కానిష్ట్యూషను వాడు నేలమీద హక్కులూ అవీ యిచ్చాడు కదా! వాటిని కాపాడ్డం కోసం కోర్టులూ, హక్కులూ అవీ యిచ్చాడు కదా! వాటిని కాపాడ్డం కోసం కోర్టులూ, లెజిస్లేచర్లూ, పార్లమెంటూ, పోలీసులూ, మిల్ట్రీ పెట్టేచ్చాడు కదా! పోనీ మా దగ్గర నేల తీస్కో, కానీ మాకు మార్కెటు ధర ప్రకారం డబ్బు లివ్వాయ్ అంటాడు బలిసినోడు. అంత డబ్బు లెవ్వీ మన దగ్గర? కానిష్టూషను రాసినాడు ఎప్పుడూ అని అడగద్దు. అది రాసినోళ్ళని ఎవడెన్నుకున్నాడూ అని లిటిగేషను పెట్టమాకు. కానిష్టూషను రాసేందుకు రెండు దశాబ్దాల ముందే కాంగ్రేసు పార్టీలో బూసామి వర్గాల వాళ్ళు లక్షంకొద్దీ దూరిపోయ్యేరు కదా అనేవిషయం తేమాకు ...

...డబ్బున్న వోళ్ళకి కొన్ని వరదాలూ, కొన్ని అవసరాలూ వుంటాయ్. వాళ్ళ అవసరాలు కనిపెట్టి వుండకపోతే ప్రభుత్వాలు కూల్తాయ్. కాంట్రిబ్యూటర్లు దెబ్బ తింటాయ్. అందుకని పెద్ద పెద్ద ఫెసిలిటీను అవీ దిగించి ఆస్పత్రులు, ఏరోడ్రోంలు, కార్ల ఫ్యాక్టరీలు, స్పోర్ట్సు కాంప్లెక్సులూ, ఐదుష్టార్ల హోటళ్ళూ వగైరా వన్నీ కట్టేం వెయ్యాలి..."

"మరి డెవలప్మెంటంటే మీరేంటంటారు. గింజలు పండించే వాళ్ళకే బావుండాలంటారు. వాళ్ళు పండించిన గింజలు, వాళ్ళూ, పట్నాల్లో వాళ్ళూ, నగరాల్లోనూ అక్కడా అనేకుల్లోనూ, ఫ్యాక్టరీల్లోనూ పనిచేసే వాళ్ళూ తినేందుకు వాడి, వ్యవసాయాల్లో మిగిలిన పొదుపు డబ్బుల్తో ఇండస్ట్రీను పెట్టి, దేశంలో కావాల్సిన వస్తువులు చేసే విధంగా ప్రొసీడయితే అది అభివృద్ధని, అలాకాకుండా విదేశాల్లో వాళ్ళ పరిశ్రమలకి తొత్తుల్లాగా వాళ్ళ లైఫ్ స్టైల్ కాపీ కొట్టే విధంగా మొత్తం రిసోర్సులన్నీ సిటీల్లోనూ, పట్టణాల్లోనూ, పల్లెల్లోనూ వుండే ఏ కొద్దిమందికో అవసరాలు తీరే విధంగా ఖర్చు పెడ్తే అది గిభిరుద్ధని మీరు వాదిస్తున్నారు. అంతేగదా! ఇందులో కొత్త ఏం వుంది?"

"కొత్త వుంటేనే గాని వాదం నిజం కాదంటారేమిటి మీరు? రోగం పాతదే అయినప్పుడు పేరు కొత్తది కావాలేంటి? లేనివాళ్ళ మీద బరువు పెరిగేట్టు జరిగేది గిభిరుద్ధి. ఉన్నోళ్ళని కొన్నాళ్ళపాటు కనీసం మ్యానటల్‌లో నన్నా పెట్టి ఉత్పత్తి పెంచి పంపకం మెరుగుపడేట్టు జరిగితే అది అభివృద్ధి. నిజం చెప్పాలంటే మన దేశంలో

ఇన్నాళ్ళు జరిగిందంతా గిలిరుద్దే! అత్తమింపమని మూలి దిగింపుకున్నారున్న మారిడి మీద ఇంగ్లీషు వాడు జెండా కొన్నేసి బ్రిటీషు దీవులకెళ్ళి పోయేకాలం నాటికి మనం ఎంతమంది వుంటావ్?"

"ముప్పై కోట్ల పైన లేమూ! మన ఆంధ్రదేశం వాళ్ళే మూడు కోట్లుండే వారు."

"ఉదాహరణకి మన ఆంధ్రదేశమే తీస్కో. మన దేశం విశాలమైందని ఒప్పుకుంటావా? మనకి సాగుబడికి పనికొచ్చే పొలం మూడుకోట్ల ఎకరా వుందనుకో ... అనుకో మా లెక్కకి ... అలాగే మనకి నలభై లక్షల కుటుంబాలు వున్నాయనుకో అటిల్లో ముప్పై లక్షల గడపలు పల్లెటూళ్ళలోయనుకో. ముప్పై లక్షల్లోనూ శ్రీమంతుల కొంపలు యాభై వేలున్నాయనుకో ... రెండు కోట్ల డెబ్బై అయిదు లక్షల ఎకరా పొలం వాళ్ళ చేతుల్లో వుందనుకో ... ఇక మిగిలిందెంతంటా? ఇరవై అయిదు లక్షల ఎకరా పొలం కాదూ? దాన్ని ఇరవై తొమ్మిది లక్షల యాభై వేల కుటుంబాల మధ్య పంచాలి మన్నా. ఇదుగో, సింగపూర్నొంచొచ్చిన యీ కాలుకులేటరు మీద లెక్క చెయ్యి ...

ఈళ్ళలో పది లక్షలు పన్నాసి కుటుంబాలనుకో - అంటే షెడ్యూలు వాళ్ళూ, విరిగిన వాళ్ళూ, చితికినవాళ్ళూ, మాసిన వాళ్ళూ, మంట కలిసిన వాళ్ళూ అనుకో. వీళ్ళంటే యిష్టం వుండొచ్చు - వుండకపోవచ్చు. నీ లెక్కల్లో వాళ్ళుండొచ్చు - లేకపోవచ్చు. ఆళ్ళు కూడా ఓటర్లే కనక ఎలక్షన్లకోసారి ఆళ్ళ కాళ్ళు పట్టుకోక తప్పదు కనక ఆళ్ళ గురించి మాటాడక తప్పదు మరి ...

ఈళ్ళ దగ్గర ఒక్క సెంటుగాని, ఒక్క కుంటగాని పొలం లేదనుకో. పుల్లా పుడకా ఏరుకొనో, పేడాగిడా ఎత్తుకొనో, తేగో గీగో అమ్ముకునో, పిట్టల్ని కొట్టుకునో, కూలినాలి చేస్కోనో, చెప్పులు కుట్టుకునో - చర్మం అమ్ముకునో, ఎల్లాగోలా శరీరాలమ్ముకునో వచ్చి బతుకుతున్నారనుకో ...

ఇక మిగిలిన పంధొమ్మిది చిలుకు లక్షల మధ్య ఈ ఇరవై ఐదు లక్షల ఎకరాలూ వున్నాయనుకో. ఒక్కో కుటుంబానికి ఎంతొచ్చె. తలా ఒకటికి ఎకరా ముప్పై సెంట్లు దాటదే ఆ కేలుక్లేటురు మీద భాగించి ఉమ్మెయ్ ... ఈ ఎకరా చిలుకు నా కొడుకుల్లో అళ్ళకీ అళ్ళకీ మధ్య వున్న తేడాల మాట ఒదిలెయ్ సామీ ..."

"అయ్యబాబో ... ఈ లెక్కలూ అవీ ఎందుకయ్యా ... చంపుతున్నావ్?"

"ఛట్! మాటకడ్డం రామాకు ... నాదన ఎదురుతిరిగేదానికి మాట తప్పించమాకు ... ఇక మనమేం చేశావ్? ఇరిగేషను కోసం పెద్ద డాములు కట్టావ్. ఎలక్ట్రిసిటీ పుట్టించావ్. ఎరువుల ఫ్యాక్టరీలు పెట్టే, అమెరికా వాడి దగ్గర, ఫ్రెంచి వాడి దగ్గర ఎరువులు కొని, కొత్త కొత్త యిత్తనాలు దిగుమతి చేసి నవీన వ్యవసాయం అని, మ్యాడవ్ ఫార్మర్ - మా డల్ ఫార్మర్ అని ప్రభుత్వ యంత్రాంగాన్నంతా లేవదీసుకుని విశేషకొచ్చావ్. అక్కడ యిమన్ని వాడుకోగల శక్తిన ఎవ్వడికుందంటావ్? ఒకటే చిలుకు ఎకరా వున్న గాడిది కొడుక్కి ఇరిగేషన్ నీళ్ళు వాడుకునే కాల్వలు కట్టించే ఓపికుందంటావా? ఎలక్ట్రిక్ పంపులు పెట్టుకునే తాహతు వుందంటావా? ఎరువులువాడే కలేజా వుందంటావా?...

... కొత్త యిత్తనాలు వాడాలంటే నీరు బాగా కావాల్సొచ్చె. ఎరువులు తిన బెట్టాల్సొచ్చె. నీరే నీరే మెషినరీ కావాల్సొచ్చె. ఈటన్నిటికీ ఎంతొక్కోవాలంటే అడి పొలం కనీసం పదెకరాలు కావాలనుకో - వీడి దగ్గరదంతా ఏది? నీ అభిరుద్ధి గాలంతా ఎత్తుగా వున్న మర్రి చెట్లే పీల్చుకున్నాయి గానీ, నేల పడున్న గడ్డి మొక్కలకి తగలందే ... పెద్ద పొలాల వాళ్ళ పోటీకి తట్టుకోలేకపోతేనేం! ఇళ్ళు గడుపుకోడానికి పండే గింజలు దొరక్కపోతేనేం! పండక్కప్పి, ప్రాణ గండానికని తెచ్చుకున్న అప్పు తీర్చలేకపోతేనేం! ఇళ్ళు గడుపుకోడానికి పండే గింజలు దొరక్కపోతేనేం! పండక్కప్పి, ప్రాణ గండానికని తెచ్చుకున్న అప్పు తీర్చలేకపోతేనేం - యీ పేదవారు వాళ్ళంతా వున్న పొలాలు కూడా తెగనమ్ముకుని మర్రి చెట్ల నీడల్లో కూలి పనికి కుదిరిపోయ్యారా! పల్లెటూళ్ళల్లో కూలి దొరక్కపోతే పట్నాల చెంపు, పట్నాల్లో దొరక్కపోతే సిటీల చెంపు వలసొచ్చారనుకో! ఇక అక్కడ పరిస్థితులేంటంటా?...

...గ్రామాల్లోంచి, పట్నాల్లోంచి పొట్ట చేత్తో పట్టుకొచ్చి వాళ్ళందరికీ నౌకరీలు కాచుకున్నాయంటావా? తల దాచుకోను గూళ్ళున్నాయా? తాగేందుకు మంచి


దీపావళి శుభాకాంక్షలతో...

కెల్వినేటర్ ను
మీ తుది నిర్ణయమైన రిఫ్రిజిరేటర్
స్టెర్లింగ్
ప్రవేశపెడుతున్నందుకు
అభినందనలు

అత్యుత్తమ లక్షణాలు
* 100% శుద్ధమైన ఇన్సులేషన్.
* ఉన్నతమైన దృఢమైన 'సాన్' పదార్థంతో చేసిన విడిభాగాలు.
* కరగిపోయిన నీటిని సులభంగా తీసివేసేందుకు లోపలవున్న చల్లపరిచే ట్రే లోని ప్రత్యేక డ్రిప్ ట్రే.
* ప్రపంచ ప్రఖ్యాతిపొందిన విద్యుత్‌ను ఆదాచేసే కంప్రెసర్.

రూపుదిద్దుకొన్నది యూరప్‌లో
విక్రయింపబడింది అమెరికాలో



ఆథరైజ్డ్ డీలర్ సేల్స్ & సర్వీస్

Phone: 2843.

సత్య ఎంటర్‌ప్రైజెస్
లక్ష్మి థియేటర్ వద్ద, వేల్పూరు రోడ్, తణుకు.

వింటున్నయ్యా?...

...అక్కడ నీ అభిరుద్ధేటు సాగిందన్నట్టూ? పెద్ద పెద్ద ఫ్యాక్టరీలు కట్టావ్. యూనివర్సిటీలు పెట్టావ్. పట్నా మెల్లో నీవీ పింజారీ ఎదవల్ని తయ్యారు చేశావ్. అక్కడ కావాల్సిన మెషినరీ దిగుమతి చేస్కోవాల్సొచ్చె. అమెరికా లాంటి దేశాల్లో చెలామణీ అయ్యే పద్ధతులగానే ఒక్కో దానికీ బోలెడు మదుపు పెట్టాల్సొచ్చె. ఒకో నౌకరీ సృష్టించాలంటే కొన్ని లక్షల పెట్టుబడి పెట్టాల్సొచ్చె ..."

"పంతులు గారూ!... ఈ లెక్కల్తో ఏం చేస్తున్నారు మమ్మల్ని ..."

"ఏమ్, చెప్పనియ్యరా పంతుల్ని ..."

"మాట వరసకి పల్లెల్లోంచి పట్నాల్లోకి వలసొచ్చినోళ్ళు పది లక్షలున్నారనుకో ... వాళ్ళక్కావల్సింది మూడు లక్షల నౌకరీలనుకో. ఒకో నౌకరీ పుట్టాలంటే ఐదు లక్షలు ఖర్చు పెట్టాలనుకో. ఎంతయ్యిందంటా? పదేను వేల కోట్లు కాలే?...

... నీ దగ్గరంత సొమ్ములెక్కే? అవే లేక మన చేదుస్తుంటే దేశం మొత్తం మీద ఏడెనిమిది కోట్ల ఉద్యోగాలు పుట్టించాలంటే నీక్కావాల్సిన సొమ్ములో ఎన్ని సున్నాలున్నాయంటావ్? ఒకదాని పక్కన మరోటి పడేస్తే ఆ సున్నాలన్నీ ఎక్కడ్నుంచి ఎక్కడికి వెళ్తాయంటావ్? హైదరాబాదు నుంచి వాషింగ్టన్ వరకు పోతవూ?...

... డబ్బులేదని మునిగ్గారుకుంటావేటి? అమెరికావాడ్ని, జర్మనీ వాడ్ని కానీ కొట్టడం మానవ్ కదా! కానీ కొట్టకపోతే శ్రీమంతుడు గార్ని టింగ్రీ కట్టేదెల్లా? అక్కడ జమీందారులలాగా జారిపోయే హైవేలున్నాయి కదా నీకూ కావాల్సొచ్చె. మెరిసిపోయే కార్లు కావాల్సొచ్చె. అక్కడ వాడాల్సిన వాళ్ళని కూడా బతికించాలి కదా అళ్ళు పెట్టుకున్న అన్ని తల్లాంటివేనీకూ కావాల్సొచ్చె. అక్కడ ఆడకూతుళ్ళు ముఖాలకీ, ఒంటరితో బాగాల్లోనూ పూసుకునే పూతలన్నీ నీ లేడీస్‌కీ కావాల్సొచ్చె. అందుకే ఆదెవడో అన్నాట్ట - నీ దేశంలో ఓ స్టూడెంటు యూనివర్సిటీ కెళ్ళాలంటే నూరూ, యిన్నూరూ కూలోళ్ళు పదుంలు యిరక్కొట్టుకుంటూ అర్ధాకలి బతుకులు వస్తుండాలని. ఈ యాక్షేపన నువ్వు చూడవు. చూసినా ఒప్పవు ..."

"... రాసిడిలే టింగ్రీ చేస్తున్నారా వాళ్ళు పంతులుగారూ?..."

"ముందే చెప్పాను కదయ్యా! నీకా రిలేషను తెల్సు మాసే తెలివి లేదని. ఒకవేళ తెలిసుంటే గుండెకాయ లేదని. వాళ్ళు తెలివిమీరిపోయ్యేరంటావు. ఆ విషయం మొదలెడ్తే అదో పెద్ద గ్రంథం అవుతుంది ... నా మాట కర్థం రాదు ...

... ఇహ నీ కాలేజీల్ని సిటీల్లో కట్టావన్నాం కదా! ఆ ట్రైనుకు అలవాటు పడ్డ స్టూడెంట్లు - వాళ్ళు డాక్టర్లు గానీ, ఇంజనీర్లు గానీ, ఎకౌంటెంట్లు గానీ, ఆఖరికి ఎగిరికల్చరు గ్రాడ్యుయేట్లుగానీ మళ్ళీ విలేజిల కెందుకు వెళ్తారంటావ్? వెళ్ళినా ఏం చెయ్యగలరక్కడ?


విలేజి రాజకీయం వాళకావోళ్ళు. వాళ్ళు సందు దొరికితే అమెరికా వెళ్తారు. ఫ్రాన్సు వెళ్తారు. జర్మనీ వెళ్తారు. అలా కాదంటే వాడి కాళ్ళో, వీడి గడ్డమో పట్టుకుని నైజీరియాకో, సౌదీ అరేబియాకో వెళ్ళిపోతారు. తెల్లోడి దేశాలకే వెళ్ళేరనుకో. అక్కడ కార్లు చూస్తారు. అన్నతులు చూస్తారు. ఎయిర్‌పోర్టు చూస్తారు. టెలిఫోన్లు, వీడియోలు, టీవీలు - ఇవన్నీ లేకుండా ఇండియా కల్చరున్న దేశం ఎల్లాగవుతుందంటారు. అభివృద్ధయ్యేదెల్లా అని నెత్తీ నోరూ మొత్తుకుని ఏడుస్తారు ...

... సోవి ఎగిరికల్చర్లో దేశం పెట్టిన పెట్టుబడితో పొలాలు బాగా వున్న శ్రీమంతులు మరింత శ్రీమంతులయ్యారు కదా. వాళ్ళ మీద కొంచెం పన్ను వెంచండయ్యా అన్నాననుకో - అగ్రికల్చరుమీద ఆదాయప్పన్ను వెయ్యడానికి సెంటరోడికి హక్కు లేదంటావ్. సోని స్టేటోడు వేస్తాడా అంటే వాడ్ని జుట్టు పట్టుకు కిందకి లాగేస్తారు వాళ్ళు. గ్రామాలు తిండిలేకుండా వస్తావుంటే మన మీద యింకా తప్పుడు పన్నులేస్తున్నారని ప్రచారం లేవదీసి, ఎర్ర జెండాలు కట్టుకుని, కూలోళ్ళని ఎగదోసి రాజధాని కొచ్చేస్తారు ... పన్నే అదో పెద్ద గ్రంథం కాగలదు ...

... నీదీ యిదేశాల్లో తరుకు పెరుకుల గురించి కదా మాట్లాడుతున్నాం. ఇక దేశంలో భాగ్యమంతులు, ఆఫీసరు బాబులు కూడా అక్కడ్నుంచి యిక్కడికీ, యిక్కడ్నుంచి అక్కడికీ తిరుగుతుంటారు కదా. వాళ్ళక్కూడా మరి ఆ ఫెసిలిటీస్ని వుండాలంటావా? అందుకని వాళ్ళూ వీళ్ళూ కలిసి యీ గిభిరుద్ధి సాగిస్తావుంటారు. దేశంలో ఎనభై కోట్ల మంది జనం వుంటే నువ్వు పెట్టే పెట్టుబడంతా సిటీల్లో వుండే వాళ్ళైదు కోట్ల మందికే ఉపయోగపడేలా వుంటే గిభిరుద్ధి కాక ఏమంటావ్? నీ దేశం ముప్పావు పాలు గ్రామాల్లో వుంటే నీ సోకులన్నీ అంతర్జాతీయం చేశావ్ ... నీ జనం నూటికి ఎనభై వంతులు దరిద్ర నారాయణులైతే నీ ఉత్పత్తంతా ఇంద్రప్రస్థవాసుల కోసం మళ్ళించావ్ ..."

"అంటే యీ విషస్ సర్కిల్ అంతా కాన్‌స్టిట్యూషనులోనే ఆరంభం అయ్యిందంటారు మీరు. ఆర్థిక సౌకర్యాలుగాని, ఆర్థిక హక్కులు గాని లేనోళ్ళకి ఫ్రీడం లేదంటారు. ఉత్తుత్త రాజకీయ హక్కులిస్తే అవ్వన్నీ చచ్చిన మొక్కకి ఎరువు పెట్టినట్టే అంటారు. మన పెద్ద పెద్ద డాములూ, గొప్ప గొప్ప యూనివర్సిటీలూ, ఎరువుల ఫ్యాక్టరీలూ, బట్టల మిల్లులూ, మాడర్న్ థియేటర్లూ, ఆస్పత్రులూ, స్పోర్ట్సు కాంప్లెక్సులూ, మన యిదే ప్రజల్ని కట్టించే దవాఖానాలూ, వాళ్ళు పెట్టాలనుకునే పత్రికలూ ... ఇలా యివ్వన్నీ మాత్రానికి నిగనిగా మెరిసిపోయినా యీటి వనకాల చాలామంది ఉసురుందంటారు. ఈ ఉసురంతా ఎప్పుడో బద్దలు కాకుండా పోదంటారు. అంతేనా?"

"చచ్చిన మొక్కకి ఎరువెట్టినట్టునను. ఎరువెట్టిన మొక్కకి నీళ్ళేకుండా లాగేసినట్టుంటాము. ఇహ ఉసురంటావా? ఆ ఉసురు తప్పించేందుకేగా మన నాయకుల వారి లాంటి భాగ్యమంతులు ప్రజల తరఫున నిలబడేది. వాళ్ళని సొంత తమ్ముళ్ళకన్నా, బిడ్డలకన్నా ఎక్కువ ప్రేమించేది. వాళ్ళకోసం కొత్త కొత్త పార్టీలు పెట్టి, వాళ్ళ కడుపుల్లో మంట వాళ్ళకి తెలీకుండా, వాళ్ళ మనసుకు ఉల్లాసం కమ్మే విధంగా నాటకాలూ సినిమాలూ అవీ తీసి అంది మిగిల్చిన డబ్బుతో మళ్ళా దేశసేవ చేసేది. ఈ విధంగా కలిగిన వాళ్ళ ప్రతినిధులు లేనివాళ్ళ తరఫున నిలబడి వాళ్ళకోసం త్యాగాల




మీద త్యాగాలు చేసేస్తుంటే శివుడు మింగిన విషం లాగా వాళ్ళ ఉసురు భాగ్యమంతులకు తగలకుండా తలయునగాలో, తలయున పోతే అలాంటి వాళ్ళే మరొకరో కాపాడుకో గలరనే వాళ్ళనుకొనేది"

"అసలు నాకు తెలీకడుగుతాను! నాయకులవారు అభోజనం పడుక్కుంటున్నారని మొదలెట్టి ఈ గిభిరుద్ధి కథ ఎందుకు చెప్పాల్సొచ్చిందంట? ఇంత డైగ్రెషను చెయ్యాల్సొచ్చిందెందుకని?"

"మన డెవలప్మెంటు ఎలా డైగ్రెస్ అయ్యిందో చూపిద్దామని"

"ఇంతకీ నాయకుల వారి అభోజనం ఎలా ముగుస్తుందంటారు?"

"అభోజనం కథలన్నీ ఎలా ముగుస్తాయి?"

"భోజనంతో ముగుస్తాయి"

"ఇదీ అంతే!..."

[ఈ దారి తప్పి పరుగెడ్తున్న కథని అందుకోడం నా వల్లకాక ఇక్కడితో ఆపి వేసింటికెళ్ళిపోతున్నాను. ఇంతవరకూ నాతో పాటు వచ్చిన పాఠకులంటూ వుంటే వారిని కూడా వెళ్ళిపొమ్మని మనవి. — రచయిత]